**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 4 జూలై, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఇప్పటికే పూర్తయిన ఇళ్లను పేదలకు కేటాయించడం గురించి...**

**ఆర్యా!**

రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, పట్టాలు జూలై 8వ తారీఖున ఇస్తామని ప్రభుత్వం తరపున ప్రకటించడం హర్షణీయం. అయితే ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్ళు, ఇళ్ల సముదాయాలను లబ్ధిదారులకు కేటాయించకుండా పెద్ద సంఖ్యలో వృధాగా ఉన్నాయి. ముఖ్యంగా పట్టణాలలో పేదలు 25 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు లబ్ధిదారుల వాటా రెండేళ్ల క్రితమే చెల్లించారు. కొందరు బయట అప్పులు తెచ్చి మరీ చెల్లించారు. ప్రభుత్వం కూడా లబ్ధిదారుల పేరుతో బ్యాంకుల నుండి రుణాలు తెచ్చి నిర్మించింది. ఆలస్యం అవడంతో వడ్డీలు పెరుగుతున్నాయి. మరొకవైపు ఇళ్ళు కేటాయించకపోవడంవల్ల వారు బయట ఉన్న ఇళ్లకు అద్దెలు చెల్లిస్తున్నారు. ఒకవైపున అద్దెలు, మరొకవైపు వడ్డీలు ఇలా కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. కావున లబ్ధిదారులకు ఆలస్యం కాకుండా ఇళ్ళు కేటాయించాలి.

గత ప్రభుత్వంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో అవకతవకలు ఉంటే సరిదిద్దాలి. టెండర్లలో అవకతవకలు జరిగితే విచారణ జరిపి పరిష్కరించాలి. కానీ ఆలస్యం కావడంతో లబ్ధిదారులు నష్టపోతున్నారు. పూర్తయి ఖాళీగా ఉన్న ఇళ్ళను తక్షణమే కేటాయించాలి. గృహ సముదాయాలలో రోడ్లు, మంచి నీరు, డ్రైనేజీ, విద్యుత్తు తదితర సౌకర్యాలను యుద్ధప్రాతిపదికపై కల్పించాలి. ఎన్నికలకు ముందు పేదల మీద భారం లేకుండా ఉచితంగా ఇళ్లు కేటాయిస్తానని మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నాం. బ్యాంకుల నుండి ఇళ్ళకోసం తీసుకున్న అప్పులు ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వ్యక్తిగతంగా లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లకు ఉన్న బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి